# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

మంగళవారం,మార్చి,24,2026

పేజీలు : 8


## ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ గా పోలిశెట్టి వెంకటేశ్వర్లు

ప్రజా దర్బార్ నేరేడుచర్ల నేరేడుచర్లకు చెందిన పోలిశెట్టి వెంకటేశ్వర్లుబిబిమోటివేషనల్ స్పీకర్గా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. నల్గొండ లోని ఒక ప్రైవేటు హోటల్లో జరిగిన కార్యక్రమంలో నేషనల్ హెడ్ బోర్డ్ మెంబర్ నూనె సుదర్శన్ చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్గా సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా నేరేడుచర్ల ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ మరియు నా రీసెల్ రీజినల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమరి బాధ్యతగా సమాజానికి ఉపయోగపడే ట్రైనింగ్స్ ఇస్తూ ముందుకు వెళ్లాలని చెప్పారు.

# ప్రజావాణితో ఫిర్యాదులు పరిష్కారం:జిల్లా కలెక్టర్





వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి 23(ప్రజాదర్బార్) పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి 135 పిర్యాదులు స్వీకరించారు .ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్క రించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు .ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖ ల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము డీఆర్డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ , జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,.ప్రజా ప్రతినిధులునిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రతి రోజు చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ రెవెన్యూ రాజేశ్వరి ,జెడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్ ,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్



మెదక్ ప్రతినిధి,మార్చి 23: ( ప్రజా దర్బార్ )జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరా, అటవీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. యాసంగి (రబీ) లో 4,45,466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని స్వీకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెదక్ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో లక్ష్యంగా మొక్కలు నాటి వాటి సంరక్షించాల్సిన బాధ్యత అధికారుల ది అన్నారు. ఈ సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాకు 31.7 లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పటిష్ట కార్యచరణ తో సిద్ధంగా ఉండాలన్నారు. జూలై మొదటి వారంలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సరీలలో ఎక్కడెక్కడ మొక్కలు లభ్యమవుతాయి ఏ ఏ మొక్కలు నాటాల్సి ఉంటుంది అలాగే 2027 టార్గెట్, 2028 లక్ష్యాలను నిర్దేశించుకునివాటికి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. బాల్యవివాహాలు నిషేధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తక్కువ బరువు, ఎత్తు కలిగిన చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి పరిత వెతిన సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి , ఇతర దరఖాస్తులను పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారులు పాల్గొన్నారు.



## తిరుమలగిరిలో బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్



ప్రజా దర్బార్/ తిరుమలగిరి మార్చి 23 బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. అక్రమ అరెస్టు చేసి బిజెపి పోరాటాలను అణిచివేయలేరు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుంది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే నిరసనలు, ఆందోళనలు చేసే హక్కు ప్రతిపక్ష పార్టీలకు ఉంటుంది.కానీ ప్రతిపక్షాలను ప్రశ్నించకుండా అడ్డుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తుంది. అరెస్టు చేయబడిన వారిలో బిజెపి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి, తిరుమలగిరి మండల అధ్యక్షులు వేల్పుల బంగారు, యువమోర్చా నాయకులు వేల్పుల శ్రీనివాస్, హరీష్త,దితరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించారు.

## అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు

అల్వాల్: రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు, కమిషన్ల పాలన కొనసాగుతున్నదని ఆరోపిస్తూ అసెంబ్లీ ముట్టడికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పిలుపునిచ్చిన నేపథ్యంలో అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో స్థానిక బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టుకు ముందు వారు మాట్లాడుతూ, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. పేదల సమస్యలను పట్టించుకోని రేవంత్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చింతల మాణిక్ రెడ్డి, ఓబీసీ ప్రచార కార్యదర్శి మోయి సుజాత, కన్వీనర్ మల్లికార్జున గౌడ్, ఎస్సీ మోర్చా నాయకుడు మురళీకృష్ణ, అజయ్ రెడ్డి, పద్మిని, అజిత్, గోపి తదితరులు ఉన్నారు.



# “అణిచివేతతో ఉద్యమాలను ఆపలేరు

## - ఏబీవీపీ అయిజ టౌన్ సంయుక్త కార్యదర్శి నరేష్,

అయిజ మార్చి 23( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తోంది. విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న నేతలను అర్ధరాత్రి వేళ ఇళ్లలోకి చొరబడి అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం.అనంతరం ఏబీవీపీ అయిజ టౌన్ సంయుక్త కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ విద్యాశాఖలోని సమస్యలను, నిరుద్యోగాన్ని పరిష్కరించలేక, ప్రశ్నించే గొంతులను పోలీసుల ద్వారా నొక్కేయాలని చూడటం ప్రజాస్వామ్య విరుద్ధమని , కాబట్టి ఇప్పటికైనా అరెస్టయిన విద్యార్థి నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, పెట్టిన అక్రమ కేసులను



ఎత్తివేయాలని,ప్రభుత్వ నిర్బంధాలకు విద్యార్థి లోకం భయపడదని. విద్యార్థుల హక్కుల కోసం మా పోరాటం ఆగదు, అణిచివేసే కొద్దీ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని ఏబీవీపీ విద్యార్థి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ ,వెంకటేశు, మధు ,బన్నీ ,పవన్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు,

# 26వ వార్డు కౌన్సిలర్ ఔదార్యం -- అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం

సిరిసిల్ల టౌన్, మార్చి 23, ప్రజాదర్బార్ :సిరిసిల్ల పట్టణంలోని 26వ వార్డులో నివసిస్తున్న రెడ్డిమల్ల దయాకర్--ప్రియాంక దంపతుల చిన్న కుమార్తె అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక వార్డు కౌన్సిలర్ కుటుంబానికి తెలిసింది. ఈ విషయాన్ని కౌన్సిలర్ భార్య నెల్లుట్ల లలిత కి తెలియజేయగా, ఆమె వెంటనే స్పందించి పరిస్థితిని నెల్లుట్ల నరేష్ కి వివరించారు. దీనిపై స్పందించిన నెల్లుట్ల నరేష్ చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10,000 నగదు సహాయం అందించారు. అదనంగా కుటుంబానికి అవసరంగా 25 కిలోల బియ్యం కూడా అందజేశారు. ఈ సహాయాన్ని వారి తండ్రి నెల్లుట్ల కనకయ్య చేతుల



మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కౌన్సిలర్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి ఔదార్యానికి స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

# గోపనపల్లిలో అక్రమ నీటి తరలింపు -- తీవ్ర తాగునీటి సంక్షోభం, ఎమ్మార్వోకు గ్రామస్థుల ఫిర్యాదు

చందానగర్ మార్చ్ 23 ప్రజాదర్బార్ : శేరిలింగంపల్లి మండలం పరిధిలోని గోపనపల్లి గ్రామంలో భూగర్భ జలాల అక్రమ వినియోగం, ట్యాంకర్ల ద్వారా నీటి తరలింపుల కారణంగా తీవ్ర తాగునీటి సంక్షోభం నెలకొంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఈ సమస్యపై గ్రామస్థులు పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ పరిస్థితి మరింత విషమించిందని తెలిపారు. గ్రామ పరిధిలో పెద్దఎత్తున బోర్లు ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని వాణిజ్య అవసరాల కోసం తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ప్రభావంతో భూగర్భ జల మట్టాలు గణనీయంగా పడిపోయి బోర్లు ఎండిపోయాయి. ప్రస్తుతం 1200 నుంచి 2000 ఫీట్లు బోర్లు వేసినా నీరు అందని పరిస్థితి నెలకొంది. ఫలితంగా గ్రామ ప్రజలు రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు గ్రామస్థులు ట్యాంకర్లను అడ్డుకుని నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ తాత్కాలిక చర్యలకే పరిమితమైందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిపై సోమవారం గోపనపల్లి గ్రామస్థులు శేరిలింగంపల్లి



ఎమ్మార్వో మహిపాల్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసి అక్రమ నీటి తరలింపును అరికట్టడంతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి విచారణ జరిపి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజు నాయక్, మూలగిరి శ్రీనివాస్, సురేందర్, శివకుమార్, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణంతో ప్రజలకు ఎంతో సౌకర్యం:సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్

మెదక్ ప్రతినిధి, మార్చి 23 : (ప్రజా దర్బార్ ) సిసి రోడ్ల నిర్మాణంతో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం పనిచేస్తానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ (రాజు) స్పష్టం చేశారు. మెదక్ జిల్లాకొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకోసం మూడు లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. అట్టి సిసి రోడ్డు పనులను సోమవారం నాడు గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని పేర్కొన్నారు. రాంపూర్ గ్రామా నికి మూడు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం పై సునీత రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు జంగిటి పోచయ్య,వార్డు సభ్యులు బాలమణి, మంగమ్మ,సాయిలు, రాందాస్,నాగేం దర్, నాయకులు గురు ప్రసాద్,ప్రశాంత్, పాల్గొన్నారు.





# ప్రపంచ వాతావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో

అన్నపురెడ్డిపల్లి, మార్చి 23 (ప్రజాదర్బార్ ) అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో ఎర్రగుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల సాంఘిక, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు ఘంటాడి సుశీల, మోత్కూరి పద్మ, పసుపులేటి వసంత, నువ్వుల ప్రమీల, బొర్రా ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అనేక వాతావరణ సంభంధిత కార్యక్రమాలు నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి మరియి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండేటి ఆనంద కుమార్ మాట్లాడుతూ.... 2026 మార్చి 23 ప్రపంచం వాతావరణ దినోత్సవ ఇతివృత్తంఈరోజు ను పరిశీలించడం, రేపటిని రక్షించడం"లో అన్నారు. వాతావరణ అంశాలైన శీతోష్ణ స్థితి, వర్షపాతం, పవనాలు, వాతావరణ పిడనం, గ్లోబల్ వార్మింగ్ తదితర అంశాలపట్ల విస్తృత అవగాహనను కల్పించారు. అంతే కాకుండా పవన సూచికలను, వర్షమాపనులను, వర్షమాపనులను విద్యార్థులతో తయారుచేయించారు. ఉష్ణోగ్రతలను కొలవడం, వర్షపాతన్ని వర్షమాపనితో ఎలా కొలవగాలమో నేర్పించారు. ప్రపంచ ప్రపంచ సరాసరి ఉష్ణోగ్రత నేడు 15 డిగ్రీల సెల్సియస్ గా నమోదయిందని ఇంకా రెండు డిగ్రీలు పెరిగితే ప్రపంచంలోని ప్రముఖ నగరాలు, కొన్ని దేశాలు సముద్రాలలో మునిగిపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. వాతావరణం అంశాల పట్ల అందరూ అవగాహనా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపగ్రహాలు, రాడార్లు మరియు వాతావరణ కేంద్రాల వంటి అధునాతన పరిశీలన వ్యవస్థల ద్వారా సురక్షితమైన, మరింత పటిష్టమైన భవిష్యత్తును నిర్మించడానికి కచ్చితమైన వాతావరణ, శీతోష్ణస్థితి మరియు నీటి సమాచారాన్ని సేకరించడం యొక్క కీలక ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ప్రపంచ వాతావరణ ప్రధాన కార్యాలయం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానపాధ్యాయులు సునంద రెడ్డి, శాంత కుమారి. రాజ్య లక్ష్మీ, బాబురావు, బాలు, మోతిలాల్, జయరాం, మీరా సాహెబ్, శిరీష, నాగమణి, వెంకట రమణ, ఖాసీం విద్యార్థులు ఉత్సాహంగా అన్ని కార్యక్రమం పాల్గొన్నారు.




# అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో బీజేపీ నాయకుల అరెస్టులు -- నిరసనలపై ఆంక్షలు

తంగళ్ళపల్లి, మార్చ్ 23(ప్రజా దర్బార్): బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు పిలుపు మేరకు నిర్వహించాల్సిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బీజేపీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారు. ఈ చర్యలతో బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే నిరసనలు, ఆందోళనలు చేయడం ప్రతిపక్ష పార్టీల హక్కు అని బీజేపీ నేతలు పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అక్రమ అరెస్టులు చేసి బీజేపీ పోరాటాలను అణిచివేయలేరని స్పష్టం చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అంకిరెడ్డిపల్లి సర్పంచ్ రాజిరెడ్డి, జిల్లా కోశాధికారి రామలింగారెడ్డి, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కోల ఆంజనేయులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొస్ని వినయ్ యాదవ్, అంకుసాపూర్ సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు భారతీయ జనతా పార్టీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని బీజేపీ నాయకులు తెలిపారు




# హాలియా మున్సిపల్ నూతన కమిషనర్ గా కె. రవీందర్ రెడ్డి



హాలియా (ప్రతినిధి) మార్చి :23(ప్రజాదర్బార్):- హాలియా మున్సిపాలిటీకి నూతన కమిషనర్‌గా కె. రవీందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు.హాలియా మున్సిపాలిటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అల్లా శ్రీనివాస రెడ్డి సెలవుపై వెళ్లిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ఆదేశాల మేరకు నూతనంగా కె. రవీందర్ రెడ్డి హాలియా మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కె.రవీందర్ రెడ్డి ఇదివరకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ పరిపాలనలో విశేష అనుభవాన్ని సంపాదించారు. హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి, పారిశుద్ధ్యం, పౌరసేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ కె. రవీందర్ రెడ్డి కి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పుష్ప గుచ్చం సమర్పించి శుభాకాంక్షలు తెలియజేసి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా నూతన కమిషనర్ కు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హాలియా పట్టణ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు మరింత వేగవంతం చేయనున్నట్లు నూతన కమిషనర్ తెలిపారు.

# బిజెపిలో చేరిన చేరిలా పంచాయతీ వార్డు మెంబర్లు

వెల్దుర్తి మార్చి 23 ప్రజా దర్బార్ మెదక్ జిల్లా చేరిలా గ్రామపంచాయతీ చెందిన పలువురు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు నాయకులు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వోల్టాన్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు బిజెపిలో చేరారు మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో నుండి బండ నాగరాజు చినిగి లింగం బిజెపిలో చేరారు ఈ కార్యక్రమంలో చినిగి కృష్ణంరాజు బత్తుల మహేష్ బండ సత్యనారాయణ నరేష్ మహేష్ షేకులు మధు మహేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు



# పార్టీ జండా మోసిన వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తించింది..

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి

కారేపల్లి, ప్రజాదర్బార్ మార్చ్ 23కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారిని గుర్తించి పార్టీ పదవులు ఇచ్చి గౌరవించిందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి అన్నారు. మూడు దశాబ్దాలుగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఇటీవల పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని ఈ నేపథ్యంలోనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ అధిష్టానం తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు. గతంలో ఏ



ప్రభుత్వాలు చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

# శివాలయ భూమి కబ్జాపై గ్రామస్తుల ఆందోళన.. సర్వే చేయాలని డిమాండ్



శామీర్ పెట,మార్చి 23(ప్రజాదర్బార్): అలియాబాద్ మున్సిపల్ పరిధి మజీద్‌పూర్ లో ప్రభుత్వ భూమి కబ్జాపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వే నం.168లో ఉన్న 1 ఎకరం 17 గుంటల భూమిలోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన భూమిని కొంతమంది ఆక్రమించారని ఆరోపిస్తున్నారు. దాదాపు 500 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ శివాలయం ప్రభుత్వ భూమిలోనే ఉన్నప్పటికీ చుట్టుపక్కల వారు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని గ్రామస్థులు తెలిపారు. ఇటీవల జరిగిన విగ్రహ ప్రతిష్ట అనంతరం సమస్య మరింత వెలుగులోకి వచ్చింది. భూమిని కబ్జాల నుంచి విముక్తి చేసి, అధికారులతో సర్వే నిర్వహించి స్పష్టమైన హద్దులు నిర్ణయించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో వినతి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జస్వంత్ రెడ్డి, ఏం ఎంసి డైరెక్టర్ బిక్షపతి, తుంకి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కమిష్నరేట్ విజయవంతం చేయండి

## సీఐటియూ జిల్లా నాయకులు బీస సాయిబాబు

కొత్తూరు, మార్చి 23 (ప్రజా దర్బార్): ఆషా వర్కర్లు ఎదురుకుంటున్న సమస్యలపై చలో కమిషనరెట్ కార్యక్రమంను విజయవంతం చేయాలని సీఐటియూ జిల్లా నాయకులు బీస సాయిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆషాల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా జిల్లా నాయకులు బీస సాయిబాబు హాజరై ఆషా వర్కర్లు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకొని వెంటనే మెడికల్ ఆఫీసర్ రాజేష్ ఆషాలు ఎదురుకుంటున్న సమస్యలతొ కూడిన వినతి పత్రం తయారు సమర్పించారు. ఈ నెల 28న జరిగే కమిష్నరేట్ కార్యాలయంకు వెళుతున్న ఆషా వర్కర్లకు మద్దతు ఇవ్వాల్సిందిగా అయన కోరారు. మెడికల్ ఆఫీసర్ కు అందజేసిన వినతి పత్రం లో ఆషా వర్కర్ల



డిమాండ్లు కనీసవేతనం 18వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని,వయసు పై బడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్,ప్రతినెలలో మొదటి వారంలో వేతనాలు చెల్లించేటట్లుగా చూడాలని కోరారు. లేని పక్షంలో సమ్మెకు పిలుపునిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్లు మంజుల, కమల, అనిత, చైతన్య, ఏస్బిపల్లి అనిత, శశిరేక, శ్రీవాని, నవనిత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ ఆదేశం

మేడ్చల్‌జిల్లా, కలెక్టరేట్,మార్చి23(ప్రజా దర్బార్): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖలు జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతితో కలిసి మొత్తం 163 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ... ప్రజలు సమస్యల పరిష్కారం కోసం నమ్మకంతో వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాలని అన్నారు. హౌజింగ్ శాఖకు అత్యధికంగా 58 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తిరస్కరణల విషయంలో కారణాలు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. అలాగే తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.



# జర్నలిస్టులపై దాడి సమాజానికి ప్రమాదం

## నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి:ఎంజేఎఫ్

చేవెళ్ల, మార్చి 23(ప్రజాదర్బార్) :షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్ట్ ఫోరం) నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు చేవెళ్ల ఆర్డివో పార్థసింహారెడ్డికి ఎంజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహేష్ ఆశిగారి మాట్లాడుతూ, జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పు అని పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేసే పాత్రికేయులకు రక్షణ కల్పించడం ప్రభుత్వం, సమాజ బాధ్యత అని అన్నారు. క్షేత్రస్థాయిలో పని చేసే రిపోర్టర్లపై భౌతిక దాడులు, బెదిరింపులు, ఆన్‌లైన్ వేధింపులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. షాబాద్ ఘటనలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దాదాపు 20 రోజులు గడిచినా నిందితులను రిమాండ్ చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. రాజకీయ ఒత్తిళ్ల వల్లే పోలీసుల నుంచి ఆలస్యం జరుగుతోందని



ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో నిందితులు సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అనేక కష్టాలు ఎదుర్కొంటూ, ప్రాణాలను పణంగా పెట్టి నిజాలను వెలికితీసే జర్నలిస్టులకు తగిన రక్షణ అవసరమని తెలిపారు. జర్నలిస్టులపై బెదిరింపులు, దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఖండించి సంఘీభావం తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ నర్సాని రమేష్, జర్నలిస్టులు నరేందర్, అమర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహబంధానికి నిలువెత్తు ఉదాహరణ... అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



మర్రిగూడ మార్చి 23 ప్రజాదర్బార్ శివన్నగూడ గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్ 1999 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుతూ ఆదర్శంగా నిలిచారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలు మలిగిరెడ్డి రేణుక తీవ్ర అనారోగ్యంతో, నడవలేని పరిస్థితిలో ఉందని తెలుసుకున్న వారు వెంటనే స్పందించారు. అందరూ కలిసి రూ. 90,000లను సేకరించి రేణుకకు ఆర్థిక సహాయంగా అందజేశారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత కూడా తమ స్నేహాన్ని మరిచిపోకుండా వచ్చి సహాయం చేయడం పట్ల రేణుక కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఐక్యత, మానవత్వం ప్రశంసనీయమని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య, కురపాటి, క్రాంతి కుమార్ రాజు, మంచికంటి శ్రీకిషన్, దొడ్డి యాదయ్య, మాతంగి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు భూమి పూజ



మర్రిగూడ మార్చి 23 ప్రజాదర్బార్ శివన్నగూడ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి ఆదేశాల మేరకు ఇంద్రానగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఈరోజు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మర్రిగూడ మండలం ఎంపీడీఓ జి.సి. మునయ్య ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జంగిలి శాంతమ్మ, మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ముడిగ నరసింహ యాదవ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యుడు పూల సతీష్ ముదిరాజ్, డీలర్లు ఊరిపక్క మహేందర్, జి.రవీందర్ రెడ్డి, గ్రామస్తులు ఇరగదిండ్ల సత్తయ్య, పంగ శంకర్ యాదవ్, నందికంటి శేఖర్ రెడ్డి, గుర్రం నరసింహ, రాములు, అలాగే పంచాయతీ సిబ్బంది వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాపోలు యాదగిరి మాట్లాడుతూ, "గ్రామంలో అవినీతికి అసలు తావు ఇవ్వను. శివన్నగూడను రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం నా లక్ష్యం. గ్రామ ప్రజలందరూ అభివృద్ధి పట్ల కట్టుబడి ఉంటే, మన గ్రామం అన్ని విధాలా ముందుకు సాగుతుంది. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పని చేస్తే అభివృద్ధి సాధ్యం. గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారు, శివాజీ మహారాజ్ విగ్రహాలను ప్రతిష్ఠించుకున్నాం కాబట్టి, అవినీతి లేని పరిపాలన ఉండాలి. గ్రామ ప్రజల సంతోషం, అభివృద్ధి కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపడుతున్న ఈ పనులు స్థానిక ప్రజల్లో ఆశలు నింపుతున్నాయి.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి...

## - డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్..సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి23: రాష్ట్రంలో అధికారంలో ఉన్నా కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతాయని డి సి సి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ అన్నారు. సోమవారం గుడిహత్నూర్ మండలంలోని తోషం తండా, సోయం గూడ, లెండి గూడ,కమలాపూర్ పలు గ్రామాలలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన గ్రామ రహదారుల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్, బోథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ తోషం తండా సర్పంచ్ జాదవ్ జితేందర్, సూర్యగూడ సర్పంచ్ రజియా బేగం రహీం, సోయం గూడా సర్పంచ్ బాపురావు ఉర్వేత, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పవర్ రాజు, మాజీ కమలాపూర్ సర్పంచ్ సంగ మల్లేష్ ఉప సర్పంచ్ రాజేశ్వర్, ఎంపీటీసీవంశీ కృష్ణవేణి, ,మాజీ సర్పంచ్ దిగంబర్ ఉపసర్పంచ్ శివన్న ,దేవానంద్, జీవన్, రమేష్, నాగోరావు , ఊర్వేత రోహిత, , సోయం సుదర్శన్, ,రామదాసు భూమపాటల్,జాకూ రెడ్డి, నాగేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



చిట్యాల మార్చి 23 (ప్రజాధర్బార్) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కూరెళ్ల శీను, పలువురు నాయకులను చిట్యాల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కూరెళ్ల శ్రీను మాట్లాడుతూ రేవంత్ సర్కార్ మోసపూరితమైన హామీలతో ప్రతి వర్గానికి అన్యాయం చేస్తూ రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నికలలో ఎదో ఒక సాకు తో ప్రజలను మోసం చేస్తున్నారనీ విమర్శించారు. బిజెపి ప్రజల పక్షాన ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తుందని కేసులకు బెదిరింపులకు భయపడేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సుంచు శ్రీను, పాల రవివర్మ, బెల్లి నరేష్, మైల నుకేష్, కన్నెబోయిన మురళి కృష్ణ ఉన్నారు.

# నీటి వృధాను ఆపి జాగ్రత్త చేయాలి.. అన్నారంలో ప్రపంచ నీటి దినోత్సవ ప్రతిజ్ఞ

రామారెడ్డి,23 మార్చి, ( ప్రజాదర్బార్ ) :రామారెడ్డి మం డలం, అన్నారం గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహిం చారు . గ్రామ పంచాయతీ సర్పంచ్ లతా శ్రీనివా స్, ఉప సర్పం చ్ దయానంద్ లు మాట్లా డుతూ, గ్రామస్తుల ఆధ్వర్యంలో బాలవికాస కమిటీ సభ్య లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, అందరూ చేయి చేయి కలిపి ఈ కార్యక్రమాన్ని నిర్వహించా మన్నారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీని చేపట్టా రు. ప్రధాన కూడలి వద్ద జరిగిన కార్యక్రమంలో అందరూ 'ప్రతి నీటి చుక్కను ఓడిసిపట్టుకుని, వృథా చేయకుండా జాగ్రత్తగా ఉ పయోగించు కోవాలని, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో నీటి సంరక్షణ అవగాహ న పెంచడం ముఖ్యమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణమోహన్, వార్డు సభ్యులు దేవదాస్, కూడలి ఎల్లం, చాట్ల లక్ష్మణ్, బాలవికాస కమిటీ సభ్యులు రామస్వామి, రమేష్, రాజేందర్, తలారి శ్రీకాంత్ పాల్గొన్నారు.



# 10 ఏళ్లలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు..!

## గత ప్రభుత్వం ఒక్క ఉద్యోగ నియామకం చేపట్టలేదు

### -ఆర్టీసీ ఉద్యోగులను భయబ్రాంతులకు గురి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే- మహాలక్ష్మి పథకంలో మహిళలకు స్మార్ట్ కార్డులు- పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

హుస్నాబాద్ మార్చి 23 ప్రజాదర్బార్ ఆర్టీసీలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు త్వరలోనే స్మార్ట్ కార్డులు అందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్వయం సహాయక బృందాలు , విద్యాశాఖ ,ఆరోగ్య శాఖ డేటా బేస్ లు వివిధ వనరు ల నుండి స్మార్ట్ కార్డుల కోసం లబ్ధిదారుల డేటా సేకరించడమవుతున్నది. గత ప్రభుత్వం లో ఆర్టీసీ భారాన్ని మోయలేం మూసేస్తున్నాం అని చెప్పారు.. 43 వేల మంది కార్మికులపై వేటు వేస్తున్నామని భయబ్రాంతులకు గురి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క కొత్త బస్సు కొనుగోలు చేయలేదని. ఒక్క ఉద్యోగాలు కూడా నియమించలేదని10 ఏళ్లలో ఆర్టీసీ నిర్వీర్యం చేశారని ఆయన తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో రెండు సంవత్సరాల్లో 2600 కొత్త బస్సులు కొనుగోలు చేశామని, 3038 ఉద్యోగ నియామకాలు చేపట్టామని మంత్రి తెలిపారు గతంలో శాశ్వతంగా రిమూవ్ అయిన వారికి త్రిమెన్ కమిటీ వేసి 250 మందిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని, మహిళా సంఘాల ద్వారా 600 బస్సులకు వారిని యజమానులుగా చేసిందని కొత్త బస్సులు కొనుగోలు చేస్తుంది.. పీఎం ఈ డ్రైవ్ కింద ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని, మహా లక్ష్మీ పథకం ద్వారా రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో బస్సుల డిమాండ్ ఉంది. హైదరాబాద్ లో ఇటీవల 349 కొత్త రూట్ లలో బస్సులు నడుపుతున్నాం.. ఆర్టీసీ కార్మికుల జీతాల భత్యాలు సిసిఎస్ పిఎఫ్ పెండింగ్ బకాయిలు చెల్లిస్తున్నాం ఉద్యోగుల విలీనం ,గుర్తింపు సంఘాలకు సంబంధించిన



అంశాలు ప్రభుత్వం వద్ద డిస్కర్షన్ లో ఉన్నాయని, ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ఉద్యోగుల సంక్షేమం,ప్రయాణికుల సౌల్యభం మా ప్రాధాన్యత అని అన్నారు.

# బీపీ డ్రింకింగ్ వాటర్ నుంచి 'ద వన్ అండ్ ఓన్లీ' ఆవిష్కరణ

హైదరాబాద్, మార్చి 23 (ప్రజా దర్బార్) : తన కొత్త కాంపైన్ లో భాగంగా బ్లెండర్స్ ప్రైడ్(బీపీ) ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తమ కొత్త కాంపైన్ 'ద వన్ అండ్ ఓన్లీ'ని ఆవిష్కరించినట్లు పెర్నాడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దేబాశ్రీ దాస్ గుప్తా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన మాట్లాడుతూ ఈ కొత్త కాంపైన్ అవంతి నాగ్ రథ్, కిరణ్ దీప్ చహల్, మహికా శర్మ లతో విలక్షణంగా చిత్రీకరించినట్లు తెలిపారు. స్టైల్, అర్థవంతమైన కంటెంట్ లో మూలాలు కలిగిన ఈ బ్రాండ్ ఆధునిక భారత దేశపు సంస్కృతిలో ఆశావహ విజయాన్ని నిరంతరంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. భారత దేశంలో ఆకాంక్ష కలిగిన యువత విజయం సాధించడమే కాకుండా ప్రత్యేకంగా నిలవాలని లక్ష్యం చేసుకున్న సాంస్కృతిక సందర్భాన్ని ఇది ముందుకు తెస్తుందన్నారు. విజయం యొక్క కథనంతో బీపీ యువత యొక్క ప్రతిధ్వనించే ఆకాంక్షలను గ్రహిస్తుందని అన్నారు. ఆవిష్కరణలతో ముందుండటం నుండి, పరిశ్రమలో ఎన్నో ప్రథమాలకు మార్గదర్శకత్వం వహించడం, దిగ్గజపు ఫ్యాషన్ ప్లాట్ ఫాంలను రూపొందించడం వరకు 'ద వన్ అండ్ ఓన్లీ'తో బీపీ తన తదుపరి అభివృద్ధి గమనాన్ని వివరిస్తుందని తెలిపారు.




# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కలెక్టరేట్ ముట్టడి..

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రూ.18,000లు వేతనం పెంచాలనీ డిమాండ్

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి23: తెలంగాణ అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కే. సునీత ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆవే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు రూ. 18,000/-ల వేతనం పెంచాలనీ అందుకు సమావేశంలో చర్చించాలని డిమాండ్ చేశారు. ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలి. ఎన్ఎపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ కోరారు. 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలనీ.. ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలనీ అన్నారు. మార్చి 16 నుండి ఒక పూట బడిని నిర్ణయించాలనీ.. టీచర్స్, హెల్పర్స్ ఇద్దరికి ఒకేసారి



మే నెలంతా సెలవులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేయాలని, కార్మికులు కోరేటివి గొంతమ్మ కోరికలు కావనీ, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి. వెంకటమ్మ,జిల్లా ఉపాధ్యక్షులు డి. సునీత, కళావతి,మధునిక, జిల్లా నాయకులు స్వర్ణలత, కవిత రేణుక, సుజాత, పార్వతి, కుషవర్త,ఎం. సుభద్ర, విశాఖ,మధుమల, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా నగర్ కాలనీ సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతి



అల్వాల్, మార్చి 23 (ప్రజాదర్బార్) : సాయిబాబా నగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లును కలిసి తమ సమస్యలను వివరించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అధికారికి అందజేశారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, కాలని ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెల్దండ గ్రామ అభివృద్ధే ధ్యేయం:సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ: ,మార్చి 23( ప్రజాదర్బార్ )గ్రామ శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు.సోమవా రం మండల కేంద్రంలో సోమవారం రెండవ వార్డు లో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పను లను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకా రంతో చేస్తున్నామనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్వమోని శ్రీనివాస్,పాలాది మల్లీ శ్వరి రంగనాథం గ్రామ కార్యదర్శి గిరి గౌడ్ ముది కొండ రమేష్,మారేపల్లి శ్రీను,శిరుశనగండ్ల,శేఖర్ రవీందర్ రెడ్డి,బయ్య మల్లయ్య ఆనంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిం చాలి జిల్లా అదనపు కలెక్టర్లు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లాలో సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి అదనపు కలెక్టర్లు, అమరేందర్, జి.వీ శ్యామ్ ప్రసాద్ లాల్ , ,ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, మాట్లాడుతప్ర జావాణి సమస్యలపై ఎప్పటికప్పుడుస్పందిస్తూ,ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బా ధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 34, ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

# పటిష్టంగా అమలు చేయాలి - కలెక్టర్



నల్లగొండ మార్చి 23 (ప్రజాదర్బార్) ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ అన్నారు.ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సీరియస్ గా తీసుకోవాలి.ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దు. గతంలో ఆదేశించినట్లు ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభలో ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు,6గ్యారంటీలకు సంబంధించి గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్,జిల్లా వారిగా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను తక్షణమే తయారు చేసి సిపిఓ కు సమర్పించాలని ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దృష్ట్యా వివిధ పథకాల కింద నిధులు పొందిన అధికారు లందరూ తక్షణమే యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించాల ని ఆదేశించారు.కుక్కల రిహబిలిటేషన్ గాను నల్గొండ మున్సిపల్ కమిషనర్ నల్గొండలో కుక్కల షెల్టర్ ను ఏర్పాటు చేయాలి. ప్రత్యేకించి ప్రభుత్వ సంస్థల ఆవరణలలో సంచరించే కుక్కలకు సెంటర్లకు తరలించే ఏర్పాటు చేయాలి. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఒక రోజు "దత్తత" కార్యక్రమాన్ని నిర్వహించి ఆవులు, కుక్కలను దత్తత ఇచ్చేలా జిల్లా పశుసంవర్ధక శాఖ చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ,తదిత అంశాలపై సమీక్షించారు.కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 40 పిటిషన్లు,ఇతర శాఖలకు 43 పిటిషన్లు, మొత్తం 83 ఫిర్యాదు లను ప్రజలు ప్రజావాణిలో సమర్పించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## గృహజ్యోతి దరఖాస్తుదారులకు ఉచిత విద్యుత్ కల్పించాలి



పినపాక, మార్చి 23, ప్రజాదర్బార్: మణుగూరు మున్సిపాలిటీ మరియు మండల పరిధిలోని కొత్త రేషన్ కార్డు దారుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులు ఉన్నప్పటికీ చాలామంది లబ్ధిదారులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారికి గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం వర్తించడం లేదన్నారు. పాత దరఖాస్తులను సాంకేతిక కారణాలవల్ల లేదా డేటా అప్డేట్ కాకపోవడం వల్ల పెండింగ్లో ఉన్నాయని క్షేత్రస్థాయిలో తెలుస్తుందని తెలిపారు. దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## భగత్ సింగ్‌కు భారత రత్న ప్రకటించాలి
## - వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఘన నివాళులు




మేడిపల్లి,మార్చి23 (ప్రజా దర్బార్) : స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌కు భారత రత్న ప్రకటించాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ డిమాండ్ చేశారు. భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉప్పల్ డిపో కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ భగత్ సింగ్ పంజాబ్‌లో విద్యావతి దంపతులకు జన్మించి కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహా విప్లవయోధుడని కొనియాడారు.ఆయనతో పాటు రాజ్ గురు,సుఖ్ దేవ్‌లు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి దేశం కోసం ఉరితీయబడ్డారని తెలిపారు.వారి ధైర్యం,త్యాగం నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి జయంతి,వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువత పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హరీష్,అరవింద్,శ్రీహరి,సాయి ఈశ్వర్,అభిషేక్,సిద్ధు,వంశీ,మహేష్,గణేష్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బేతవోలు గ్రామంలో బడిబాట కార్యక్రమం....

మార్చి 23:(ప్రజా దర్బార్) చిలుకూరు మండలం బేతవోలు ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న శిక్షణ పొందిన , ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయుల బోధనను మరియు ప్రభుత్వము పాఠశాల విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని రకాల మౌలిక సదుపాయాలను వినియోగించుకొని, అత్యున్నత శిఖరాలు చేరడానికి , బంగారు భవిష్యత్తు నిర్మించుకోవడానికి ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేతవోలు ,చిలుకూరు మండలం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. గురవయ్య పిలుపునిచ్చారు. సోమవారం ముందస్తు బడిబాటలో కార్యక్రమంలో భాగంగా బేతవోలు లో ఉన్న ప్రతిభ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించి ఐదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి , పిల్లలందరినీ కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేతవోలులో వచ్చే సంవత్సరం ఆరవ తరగతిలో చేరవలసినదిగా వారు కోరారు. విద్యార్థులందరూ కూడా సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా ఆరవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేతవోలు లో చేరుతామని తెలియజేశారు. ప్రతిభ స్కూలు కరస్పాండెంట్ సత్యనారాయణ రెడ్డి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## మీకు అండగా ఉంటా...ధైర్యంగా ఉండండి :మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి, మార్చి 23,(ప్రజాదర్బార్): మీకు ఎల్లవేళలా అండగా ఉంటా...ధైర్యంగా ఉండండని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భరోసాని చ్చారు. వినాయక నగర్ డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు పిడుగు వెంకటేష్ ఇటీవల అనారోగ్యం తో మరణించారు. ఈ విషయం తెలుసుకు న్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం మృతుడి నివాసానికి వెల్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెండు లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, భవిష్యత్ లో కూడా మీకు నా వంతు సహాయ సహకారా లు అందిస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్ర మంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, లక్ష్మీకాంతరెడ్డి, బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్, పిట్టల నాగరాజు, సయ్యద్ యూసుఫ్ బాయ్, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, బాల రాజుయాదవ్, ఆగమయ్య,కపిల్, ఆశా, ఇందిర ప్రియదర్శిని, ధరణి కుమార్,పాండు రంగచారి, మహేష్, యాది తదితరులు పాల్గొన్నారు



# సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు విడుదల చేయరా......?

## - బిల్లుల కోసం సర్పంచ్ ల ఎదురు చూపు....గ్రామాల అభివృద్ధి సర్పంచ్ లతోనే సాధ్యం




నెక్కొండ ప్రజాదర్బార్ మార్చి23 :గ్రామాల అభివృద్ధి గ్రామ సర్పంచ్ ల తోనే సాధ్యమని, 2019 లో ఎన్నికై గ్రామాలను అప్పులు చేసి అభివృద్ధి చేశామని, సర్పంచ్ ల పెండింగ్ బకాయి బిల్లులు సత్వరమే విడుదల చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని 39 గ్రామ పంచాయతీల పాత సర్పంచ్లు కలిసి ఇంచార్జీ మండల అభివృద్ధి అధికారి గడ్డం దయాకర్ కు విజ్ఞతతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వంపై ఉన్న నిబద్ధతతో, ఎప్పటికైనా బిల్లులు అందిస్తుందని ఆశతో అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేశామని, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన తీరుగ రెండు సంవత్సరాలు ప్రత్యేక పాలన కొనసాగిందని, ప్రభుత్వం ఏర్పడి సుమారుగా 28 నెలలు పూర్తయిన పాత సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. నాలుగు సంవత్సరాలుగా బిల్లుల కోసం ఎదురు చూస్తున్నమని తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీలలో 2023 2024 సంవత్సరానికి సంబంధించి సుమారుగా 5 లక్షల నుండి 20 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఆయా పనుల బిల్లుల కోసం ఎంబి రికార్డు చేసి, ఈఈ చెక్ యూజర్ చేసి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా కొన్ని గ్రామ పంచాయతిలలో పాత సర్పంచ్ లు పనులు చేసి కనీసం ఎంబి రికార్డు కూడా నమోదు కాకుండా ఉన్నాయని వారి బాధను మండల అభివృద్ధి అధికారి కి విన్నవించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా సంక్షేమ పాలన ప్రభుత్వం పాత సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు విడుదల చేసే విషయంలో జిల్లా పంచాయతీ అధికారికి సానుకూల ఉత్తర్వులు అందిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి మమ్మల్ని ఆదుకుంటు, మా పాత సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు విడుదల చేసే విషయం గూర్చి, మీ ద్వారా ప్రభుత్వానికి సమస్యను తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు సంఘని సూరయ్య, గౌడ సంఘం అధ్యక్షులు కారింగుల సురేష్, ఆయా గ్రామ సర్పంచ్ లు మాదసు అనంత లక్ష్మీ రవి, భోంపల్లి రాజేశ్వరరావు, మాలోత్ పూర్ణ, శ్రీలత ప్రసాద్, అలకుంట సురేందర్, వెంకన్న, అరవింద్, బాలాజీ, ప్రభాకర్, కుమార్, మోహన్ తదితరులు ఉన్నారు.

# తంగళ్ళపల్లిలో తిరునాహరి హరిప్రియ పెద్దకర్మ... టీఆర్ఎస్ నాయకుల ఘన నివాళి



తంగళ్ళపల్లి, మార్చ్ 23(ప్రజా దర్బార్):తంగళ్ళపల్లి మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరునాహరి బాను మూర్తి తల్లి దివంగత తిరునాహరి హరిప్రియ పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగన్న హాజరై పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి జగన్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు కందుకూరి రామా గౌడ్, సిరిసిల్ల న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు దోర్నాల సంజీవరెడ్డి, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ గంగా హనుమాన్లు, వి.వి. రంగం తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం:ఎమ్మెల్యే రేవూరి

సంగెం ప్రజాదర్బార్ మార్చి 23:సంగెం మండలం కేంద్రంలోని రైతు వేదిక నందు కళ్యాణ లక్ష్మి ఏ షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ఏ షాది ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. 65 మంది లబ్ధిదారులకు 65 లక్షల 7540 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి ఏ షాదీ ముబారక్ మరియు 48 మంది లబ్ధిదారులకు 16 లక్షల 36 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 1071 మంది లబ్ధిదారులకు 7 కోట్ల 56 లక్షల 21వేల 724 రూ లను పంపిణీ చేసామన్నారు. కళ్యాణ లక్ష్మి ఏ షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ ఎఫ్ చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని



అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపిడిఓ రవీందర్, తహసీల్దార్ రాజుకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, మండల నాయకులు కందకట్ల నరహరి, జనగం రమేష్, అడ్వకేట్ శ్రీను, రమేష్, నూతన సర్పంచులు, కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

పరిగి, మార్చి 23(ప్రజాదర్బార్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీల పథకాల అమలులో తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపించిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు, బిజేపి జిల్లా నాయకులు పెంటయ్య గుప్తా,జి.కేశవులు,పరిగి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డిలతో పాటు పరిగి మండలానికి చెందిన బీజేపీ నాయకులను సోమవారం ఉదయం పరిగి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు.

# భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత ఉద్యమించాలి..!

హుస్నాబాద్ మార్చి 23 ప్రజాదర్బార్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని,ఆయన ఆశయ సాధన కోసం యువత ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ అన్నారు. భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్‌లోని అనబేరి–సింగిరెడ్డి అమరుల భవనంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనాగం రాజ్ కుమార్ తో కలిసి భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ మాట్లాడుతూ. భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళులు

చేవెళ్ల, మార్చి 23(ప్రజాదర్బార్ ):దేశం కోసం చేసిన త్యాగం, సమాజం పట్ల చూపిన అంకితభావం యువతకు మార్గదర్శకమని మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఆయన దేశ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ దేశం కోసం చేసిన త్యాగం, సమాజం పట్ల చూపిన అంకితభావం యువతకు మార్గదర్శకమని అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత దేశ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మధుకర్ రెడ్డి, గణేశ్, జైసింహా రెడ్డి, హర్షిత్, రాకేష్, రాఘవేంద్ర చారి, అక్షయ్ తదితరులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్‌ల పోరాట స్ఫూర్తితో

# సామ్రాజ్యవాద శక్తులను తిప్పి కొట్టాలి

### - సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్-స్వాతంత్రోద్యమ నాయకులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సభ

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) మార్చి 23 (ప్రజాదర్బార్): జాతీయ ఉద్యమం తో పాటు దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో బ్రిటిష్ పాలకులను తరిమికొట్టాలని నినాదంతో విరోచిత పోరాటం చేసి ఉరికొయ్యల పాలైన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల పోరాటస్ఫూర్తితో ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న సామ్రాజ్యవాదశక్తులపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దేశ స్వాతంత్ర్యం కోసం అత్యంత చిన్న వయసులో ప్రాణాలర్పించిన విప్లవ యోధుడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం సార్వభౌమత్వం కోసం ప్రజాస్వామ్య విలువలు కాపాడడం కోసం త్రూణప్రాయంగా బ్రిటిష్ పాలకులను తరిమికొట్టాలని వీరోచితంగా ప్రాణాలర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రస్తుత సమాజంలో అసమానతలు రుగ్మతలు అసాంఘిక కార్యక్రమాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ప్రపంచంలో ప్రస్తుత సామ్రాజ్యవాద శక్తులు ఆయిల్ నిక్షేపాల కోసం దాడులు చేస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని ప్రజలపై మరింత భారాలు వేస్తున్నారని యుద్ధాలు ఆపేందుకు ప్రయత్నించకుండా రెచ్చగొట్టి ప్రజా జీవనాన్ని భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుకున్న వారిలో భగత్ సింగ్ ముందు వరుసలో ఉంటారన్నారు. నేటి విద్యార్థి యువత భగత్ సింగ్ స్ఫూర్తితో సమాజ శ్రేయస్సుకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. డోనుక దర్గయ్య, కొత్త వెంకట్ రెడ్డి, కొండ రాము, షమీన, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు. భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని ఆర్థిక విధానాలు అసమానతలను పెంచే దిశగా




ఉన్నాయని అభిప్రాయపడ్డారు. విదేశీ వాణిజ్య ఒప్పందాలు దేశీయ వనరులపై ప్రభావం చూపుతున్నాయని, ఈ పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని సూచించారు. యువత భగత్ సింగ్ ఆలోచనలను అధ్యయనం చేసి, సమాజ సమస్యలపై చైతన్యంతో ముందుకు రావాలని, ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. సమాజంలో ఉన్న అసమానతలను తగ్గించేం దుకు శాంతియుత ప్రజా పోరాటాలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తండా సురేష్, దారావత్ దేవ, రాములు, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వెంటనే చేపట్టాలి.. బిజెపి

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి23: భూ సేకరణ చట్టాన్ని అతిక్రమిస్తూ ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్ ప్రజలను పక్కదో పట్టిస్తున్నారని మాజీ మంత్రి జోగు రామన్న మండిపడ్డారు.. ఫిబ్రవరి 13న ఎమ్మెల్యే ఎంపీ భూమి పూజ చేసి రైల్వే అండర్ బ్రిడ్జి పనులను ప్రారంభిస్తున్నామని గుంతలు చేసే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.. ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృశ్య మాజీ మంత్రి జోగు రామన్న తాంసి బస్టాండ్ లోని అండర్ బ్రిడ్జ్ పనుల సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ కార్యక్రమంలో దుకాణ దారులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు, స్థానికంగా గుంత తోడే వదిలేసిన ప్రదేశాన్ని జోగు రామన్న కార్యకర్తలతో కలిసి సందర్శించి పనులను ఆరా తీశారు...అలాగే వేదిక ముందు స్థానికులు వారి బాధలను వివరించారు. అనంతరం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వినతి పత్రం అందజేశారు. .. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు... జోగు రామన్న మాట్లాడుతూ భూ సేకరణ చట్టాన్ని అతిక్రమించడం సరైన విధానం కాదని , కేవలం ఎలక్షన్ల కోసమే రైల్వే అండర్ బ్రిడ్జి అంటూ లొందల తోడే రాజకీయం చేశారన్నారు.. ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని, కార్మికులు పిల్లలు, వ్యాపారులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.. తక్షణం కలెక్టర్ చొరవ తీసుకొని లొందను పూడ్చి రాకపోకలకు అనుగుణంగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## ఐటీడీఏలో 'డిజిటల్' విప్లవం: ఫిర్యాదుల పరిష్కారానికి 'ఐటీడీఏ పల్స్'



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి (ఉట్నూర్)23: గిరిజన ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచే లక్ష్యంతో ఉట్నూరు ఐటీడీఏ మరో కీలక మైలురాయిని అధిగమించింది. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు, వేగంగా పరిష్కరించేందుకు వీలుగా ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను పూర్తిగా డిజిటలైజ్ చేశారు. 'ఐటీడీఏ పల్స్' (ఞుణూ ాబుశ్రీంవ) పేరుతో రూపొందించిన ఈ నూతన ప్లాట్‌ఫామ్‌ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (ూూ) యువరాజ్ మర్మట్ సోమవారం ప్రారంభించారు. ఇకపై ఐటీడీఏకు వచ్చే ప్రతి ఫిర్యాదు ఈ నూతన వ్యవస్థలోనే నమోదవుతుందని పీవో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఫిర్యాదుల పరిష్కారానికి నిరంతర పర్యవేక్షణ అత్యంత కీలకమని, ఈ డిజిటల్ వ్యవస్థ ద్వారా ప్రతి అధికారిని జవాబుదారీగా ఉంచే అవకాశం కలుగుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిగతులను ఉన్నతాధికారులు నేరుగా పర్యవేక్షించవచ్చని, దీనివల్ల విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావుండదని పేర్కొన్నారు. ఈ వ్యవస్థలో భాగంగా ప్రతి ఫిర్యాదుదారునికి ఒక ఎలక్ట్రానిక్ ఫిర్యాదు కార్డును జారీ చేస్తారు. ఈ కార్డుపై ఉండే క్యూఆర్ (ఖ=) కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా బాధితులు తమ ఫిర్యాదు ఏ దశలో ఉంది? ఏ అధికారి వద్ద పెండింగ్‌లో ఉంది? వంటి వివరాలను నేరుగా తమ మొబైల్ ఫోన్లలోనే తెలుసుకోవచ్చు. దీనివల్ల ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని పీవో వివరించారు. సాంకేతికతను సామాన్యులకు మరింత చేరువ చేస్తూ, త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) సహాయంతో వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదులు చేసే వెసులుబాటు కల్పిస్తామని యువరాజ్ మర్మట్ వెల్లడించారు. అలాగే ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని, తద్వారా ప్రజలు ఎక్కడి నుంచైనా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.

## ఫ్లెక్సీ చించిన వారిపై బిఆర్ఎస్ నాయకుల పిర్యాదు

రామకృష్ణాపూర్, మార్చి 23(ప్రజాదర్బార్)రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని దుండగులు చించివేసిన విషయంపై పట్టణ పోలీస్ స్టేషన్లో సోమవారం పిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ, యువజన విభాగం నాయకులు. ఇటీవల జరుపుకున్న ఉగాది,రంజాన్ ముఖ్య పండగల సందర్భంగా పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపేందుకు క్యాతనపల్లి మున్సిపాలిటి పరిధిలోని 22 వ, వార్డు జయశంకర్ చౌరస్తా, ప్రధాన రహదారి ప్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రెండు చోట్ల చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,పట్టణ నాయకుల ఫొటోలతో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఫ్లెక్సీని గత రాత్రి గుర్తు తెలియని దుండగులు చించివేశారని, మాజీ వార్డు సభ్యులు రేవెల్లి ఓదెలు ఆధ్వర్యంలో పార్టీ, యువజన విభాగం నాయకులు సోమవారం రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఈ ఘటనకు పాల్పడిన వారిని త్వరలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ ను కోరారు..ఎస్సై సానుకూలంగా స్పందించి త్వరలోనే గుర్తిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ్, కరుణాకర్, సాయి కృష్ణ, ఎండీ ఖలీమ్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# అక్రమారిస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

## బిజెపి జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి



కల్వకుర్తి మార్చి 23 (ప్రజాదర్బార్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమారిస్టులతో ప్రజాగ్రహాన్ని చల్లార్చలేదని బిజెపి జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి హెచ్చరించారు. బిజెపి చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవడం, పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆయన అన్నారు. సోమవారం బిజెపి నాయకులను కార్యకర్తలను కల్వకుర్తి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం దుర్మార్గమన్నారు. బిజెపి నాయకులను కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని రాంభూపాల్ రెడ్డి ఖండించారు. తెలంగాణలో అసలు ప్రజాస్వామ్యం ఉందా లేక పోలీసులతో పాలన కొనసాగిస్తున్నారా తెలపాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ఆయన అన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కాలరాయడం కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకత్వానికి పరాకాష్ట అని రాంభూపాల్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే అరెస్టులు చేయడం వారి అభద్రతా భావాన్ని గుర్రాల రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ముందస్తుగా అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, దన్నోజు నరేష్ చారి, నరెడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, గన్నోజు బాబీదేవ్, నరసింహ తదితరులున్నారు.

# ఈనెల 25న పాలెంలో మెగా వైద్య శిబిరం డాక్టర్ ప్రియాంక

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజా దర్బార్ )బిజినపల్లి మండలం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 25 తేదీన రోజు ఉదయం 9 గంటల నుంచి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపదుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్పెషలిస్ట్ వైద్యులచే ఉచితంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలియజేశారుఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్లు గ్రామాలకు వచ్చి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినప్పుదు ప్రజలు నిపుణులైన వైద్యుల సలహాలు సూచనలు ట్రీట్మెంట్ తీసుకొని ఆరోగ్యకరమైన జీవితం గడపాలని తెలియజేశారు25 జరిగే వైద్య శిబిరం నందు స్త్రీ వైద్య నిపుణులు చిన్న పిల్లల వైద్య నిపుణులు ఎముకలు /కీళ్ల వైద్య నిపుణులు దంత వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు మరియు జనరల్ ఫిజిషియన్ మొదలగు డాక్టర్లు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాధారణ ఆస్పత్రి నుంచి వచ్చి ఇట్టి క్యాంపును నిర్వహిస్తున్నారు కాబట్టి బిజినపల్లి మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రియాంక సూచించారు

# అంబలి కేంద్రానికి ఆదరణ...

## ఫోటో తొలగించాలని అధికారులపై అదృశ్య శక్తుల వత్తిడి...




కల్వకుర్తి మార్చి 23 (ప్రజాదర్బార్)కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన అంబలి,చలివేంద్రం కేంద్రం వద్ద ప్రజలు అధిక సంఖ్యలో తమ దాహార్తిని తీర్చుకుంటున్నారు. అధిక మొత్తంలో ప్రజాదరణ రావడంతో సేవా భావాన్ని కూడా రాజకీయ రణరంగంగా మార్చడానికి అదృశ్య శక్తులు ప్రయత్నిస్తున్నారని ఆర్యవైశ్యులు, పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అంబలి, చలివేంద్ర కేంద్రం ఏర్పాటుచేసిన దాత చిత్రపటాన్ని తొలగించాలని కొందరు అదే కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్యవైశ్య వర్గానికి చెందిన ఉద్యోగితో వత్తిడి చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఆర్యవైశ్యులు కార్యాలయ అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మానవత్వం మరిచి సేవాతత్వాన్ని కూడా రాజకీయ కోణంలో చూస్తూ వేసవికాలంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు వివిధ రూపేనా ప్రభుత్వానికి చెల్లిస్తున్న పన్నులతో ఇచ్చే పథకాలకే వారి సొంత సొమ్ము ఖర్చుపెట్టినట్టుగా వారి చిత్రపటాలను, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెట్టుకుంటున్నారని, పథకాలకు నాయకుల పేర్లు పెడుతున్నారని, సొంతంగా జేబులోనుండి ఖర్చులు భరిస్తూ అంబలి కేంద్రం, చలివేంద్రం నిర్వహిస్తుంటే ఓర్వలేక రాజకీయాలు చేస్తున్నారని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో సత్యసాయి సేవా మందిరం వారు తాము ఏర్పాటు చేసిన చలివేంద్రాలలో సత్యసాయి చిత్రపటాన్ని పెట్టినప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఉప్పల ఫోటోపై ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత అధికారుల వ్యవహార శైలిపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తు సేవా తత్వాన్ని రాజకీయ రణరంగంగా మార్చకూడదని, వివిధ పార్టీ నాయకులను ఆర్యవైశ్యులు, పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.

# "గిరిజన దర్బార్" కు ఫిర్యాదుల వెల్లువ

ఏటూరు నాగారం/ములుగు జిల్లా,మార్చి 23(ప్రజాదర్బార్): గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహించిన గిరివాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి.అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం లో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 130, ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు ప్రధానంగా తమ గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, కొత్త బోర్వెల్ల ఏర్పాటు, వ్యవసాయ భూముల్లో బోర్ వెల్స్ ఏర్పాటు వంటి పలు అంశాలపై తమ అర్జీలను సమర్పించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.భూ సమస్యలు ఎల్టిఆర్ కేసుల పురోగతి అభ్యంతరాలపై ప్రజల నుండి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని వాటిని సమగ్రంగా పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా భూ వివాదాల పరిష్కారం కోసం ఎస్డిసి కోర్టును వారానికి నాలుగు రోజులు మంగళ, బుధ, గురు, శుక్రవారాలు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఏర్పాటు చేయడం జరుతుందని తెలిపారు. ప్రజలు కోరిన మౌలిక సదుపాయాల కల్పన కోసం ఉపాధి హామీ పథకం నిధులు, ఇతర నిధులను ఉపయోగిస్తూ ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి:జిల్లా కలెక్టర్



నిర్మల్,మార్చి23(ప్రజాదర్బార్, ప్రతినిధి) :ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను పరిష్కరించాల న్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచిం చారు. ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పిం చారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటిక ప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. ప్రభుత్వ వసతి గృహాలు తనికి చేస్తూ ఉండాలని తెలిపారు. వేసవికా లం దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలి పారు. అదనపు కలెక్టర్ లు వెంక టేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి

మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 23 :– సామ్రాజ్యవాదం మతోన్మాదం పై పోరాటమే భగత్ సింగ్ కూ నిజమైన నివాళి అని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ అన్నారు. పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమం బోడపట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో మధుసూదన పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం, వలస పాలనను ఎదిరించి దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపై నిలిపి వీరోచితంగా పోరాడి బ్రిటీష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టి, దేశాన్ని విముక్తి చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు భగత్ సింగ్.అని అన్నారు.ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాదం మూర్ధాబాద్ అని తను ఇచ్చిన నినాదం కోట్లాది మందికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపింది. చావును సైతం దిక్కరించిన, అతని ధైర్య సాహసాలు త్యాగం, దేశభక్తి, దృఢ సంకల్పం నేటికీ కూడా భారత ప్రజల మనసుల్లో శిరస్మనీయంగా వెలుగొందుతూ, భగత్సింగ్ అనేక పోరాటాలకు నిత్యం స్ఫూర్తినిస్తూనే ఉన్నాడని అన్నారు.భగత్ సింగ్ తాము సాగించే పోరాటం కేవలం, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికే కాక, మొత్తం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం అని చెప్పాడు. నేడు ప్రపంచం మీద, అమెరికా సామ్రాజ్యవాదం అత్యంత దుర్మార్గంగా,ఏకపక్షంగా తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంది. ఆక్రమణలు, దురాక్రమణలకు పాల్పడుతున్నది. ప్రపంచ దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తుంది. ప్రజలు, పసిపిల్లలను సహితం నిర్దాక్షిణ్యంగా హతమారుస్తుంది. ప్రపంచ శాంతికి విఘాతం కల్పిస్తుంది. బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం, తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ, ప్రపంచ ఆదిపత్యం కోసం యుద్ధాలు, విధ్వంసాలకు దిగుతున్న సందర్భంలో, నాడు సామ్రాజ్యాధిపత్యం పై పోరాడి వీర మరణం పొందిన, దేశం గర్వించదగ్గ గొప్ప దేశభక్తుడు సోషలిస్టు విప్లవకారుడు అయిన భగత్ సింగ్ ను దేశంలో స్మరించుకుంటున్నాం అని అన్నారు . సామ్రాజ్యవాదాన్ని ప్రఘటించి పోరాడిన భగత్ సింగ్ చైతన్య స్ఫూర్తి ఈ దేశానికి అవసరం. స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ వలసవాదం పై పోరాడిన చరిత్ర మనది. అలాంటి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటస్ఫూర్తిని దేశం మరింత కొనసాగించాల్సిన అవసరం ఇది. అందుకనే భగత్ సింగ్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట మార్గం కావాలి ఇప్పుడని అన్నారు. బరితెగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం, ప్రపంచ పోలీసు లాగా వ్యవహరిస్తూ, ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న, దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ, విధ్వంసాలు సృష్టిస్తుంది. దేశాలను ఆక్రమించడమే కాదు, దేశాధ్యక్షులను సైతం ఎత్తుకెళ్లి బంధించడం,లేదా చంపడమే చేస్తుంది. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తుంది. ఆయా దేశాల అంతరంగిక వ్యవహారా ల్లో అక్రమంగా చొరబడి సంపదల కొల్లగొడుతుంది. మానవ హణనానికి పాల్పడుతుంది. సామ్రాజ్యవాదం అనేది ఎప్పుడు ప్రపంచ వినాశనాన్ని కోరుకుంటుందని అన్నారు... సామ్రాజవాదానికి వ్యాపార మార్కెట్లు కావాలి, తప్ప ప్రపంచ ప్రజల ప్రయోజనాలు దానికి పట్టవు. సామ్రాజ్యవాదం అనేది దోపిడీ కుతంత్రాలతో నిండిన భారీ కుట్ర తప్ప, మరొకటి కాదని చెప్పాడు. ఒక మనిషిని, మరొక మనిషి, ఒక దేశాన్ని మరొక దేశం దోచుకునేదే సామ్రాజ్యవాదం. తమ కోర్టులు, చట్టాల ద్వారా అధర్మంగా, హత్యలకు పాల్పడడమే కాదు, సాధారణ ప్రజల పై అత్యాకాండలకు, వినాశనాలకు, యుద్ధాలు వంటి భయంకరమైన నేరాలకు పాల్పడుతుంది అన్నాడు.సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే కాదు, ఈ దేశంలో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పుడమే తమ అంతిమ లక్ష్యమని భగత్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఒక వ్యక్తిని మరొక వ్యక్తి, ఒక జాతిని, మరొక జాతి దోపిడి చేయని, వర్గ రహిత సమాజం తమ లక్ష్యం అని ప్రకటించారు. సామ్రాజ్యవాదం, దాని ప్రపంచ ఆదిపత్యం ఏ రూపంలో ఉన్నా, దానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాడని అన్నారు. సామ్రాజ్యవాదం అనేది ప్రపంచానికి ఎన్నటికైనా అత్యంత ప్రమాదకారిగా మారనుందని భగత్ సింగ్ అప్పుడే ఊహించాడు. నేడు సరిగ్గా అదే జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ పోలీసు లాగా వ్యహరిస్తుంది. అమెరికా ఆంక్షలు ధిక్కరించి, అమెరికా ఆధిపత్యానికి లొంగకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్న, దేశాలన్నింటిని లక్ష్యంగా చేసుకొని ఆక్రమించుకుంటానని శపథం చేస్తుందని అన్నారు. అమెరిక మన దేశంపై కూడా అనేక ఆంక్షలు విధిస్తూ, ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంది . దేశంపై సుంకాల పేర, వాణిజ్య యుద్ధం సాగిస్తుంది. దేశ ప్రయోజనాలకు తీవ్రంగా నష్టం చేస్తున్న , అమెరికా దుశ్చర్యలపై మోడీ మౌనం వహిస్తున్నాడు. అమెరికా సామ్రాజ్యవాదులతో మిలాఖాత్ అయ్యి, దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా కాళ్ళ దగ్గర తాకట్టు బిడుతూ లొంగూ బాటు ప్రదర్శిస్తూన్నారు. సుంకాలు విధిస్తూ దేశానికి తీవ్రనష్టం చేస్తున్నా, దేశం పట్ల అవమానకరంగా వ్యహరిస్తున్నా, ఎదురు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. దేశ పాలకులు. మన దేశ స్వతంత్ర విదేశాంగ విధానంలో అమెరికా జోక్యం మరింత పెరుగుతుంది. బయటి దేశాలతో వాణిజ్య సంబంధాలు ఎలా ఉండాలో, దౌత్య సంబంధాలు ఎలా కొనసాగించాల నిధి అమెరికా నిర్దేశిస్తుంది. దేశానికి అవసరమైన ఆయిల్ ఎవరి దగ్గర కొనాలో కూడా అమెరికా నిర్దేశించడం సిగ్గుచేటు. బ్రిటీష్ వలసవాదం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన వారసత్వం కలిగిన దేశం మనది.ఇప్పుడు అమెరికా ముందు మోకరిల్లడం దేశానికి అవమానకరం. ఈ సందర్భంలో మనకు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి కావాలి ఇప్పుడు. భగత్ సింగ్ ను ఉరి తీయుటకు ముందు ఇచ్చిన అంతిమ సందేశంలో, భారత దేశంలో పోరాటం స్వప్రయోజనాల కోసం సామాన్యుల శ్రమను కొద్దిమంది దోపిడీదారులు దోసుకున్నంతకాలం కొనసాగుతుందని అంటాడు. ప్రజలను దోచుకునే దోపిడీదారులు, స్వదేశీ వాళ్ళా,విదేశీ పెట్టుబడిదారులా అనేదానితో నిమిత్తం లేదంటాడు. సామ్యవాదాన్ని ఆయన శాస్త్రీయంగా నిర్వహిస్తూ, పెట్టుబడుదారితనాన్ని, వర్గాధిపత్యాన్ని నిర్మూలించేదే నిజమైన సామ్యవాదమనీ చెబుతాడు. మార్క్సిజాన్ని, వర్గ దృక్పథాన్ని ఆయన పూర్తిగా ఆమోదించాడని అన్నాడు. భగత్ సింగ్ సామ్రాజవాదానికి, మతం, మతతత్వ రాజకీయాలకు, దోపిడీకి మాత్రమే మతోన్మాదానికి కూడా వ్యతిరేకి. అతను ఎప్పుడూ తనను నాస్తికుడుగానే భావించాడు. నేను నాస్తికుడు ఎందుకు అయ్యాను అంటూ తాను రాసిన వ్యాసంలో ఈ దేశంలో కులం,మతతత్వం, మతోన్మాదం పట్ల ఆయన ఆలోచనలు స్పష్టం చేస్తాయి. మతం వ్యక్తిగతం, మతతత్వం మన శత్రువు అని ఆయన స్పష్టం చేశాడు. మత విద్వేషంతో



రగిలిపోతున్న హంతకులు ఎదుటివాడు వ్యక్తిగతంగా, ఏదో నేరం చేసినందుకు వాడిని చంపడం లేదని, వాడు హిందూ లేదా ముస్లిం లేదా సిక్కు మతాల వారిగా మనుషులను విభజిస్తూ ,ఆ మత కోణంలోనే చంపుతున్నారని వ్యాఖ్యానించారు. నేటి పరిస్థితుల్లో దేశమంటే, మతమే అన్న విధంగా మనుషులను విడగొట్టి, వైషమ్యాలు సృష్టిస్తున్నారు. మతానికి అతీతంగా వ్యవహరించే కొత్తతరం యువత రాబోతున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తిని ముందుగా మానవుడుగా, ఆ తర్వాత భారతీయుడుగా ఆయన గుర్తించాడు. మతం, మూడవిశ్వాసాల నుండి ప్రజలను విముక్తి చేయాల్సిన అవసరాన్ని భగత్ సింగ్ గుర్తించాడు. మతోన్మాదం వలసవాదం కంటే కూడా ప్రమాదకరమై నదని భగత్ సింగ్ చెప్పాడని అన్నారు. కుల సమస్య, అంటరానితనం పాటించడాన్నీ తీవ్రంగా వ్యతిరేకిం చాడు. పెంపుడు కుక్కను ఒల్లో కూర్చోబెట్టుకుంటాం, కానీ సాటి మనిషినీ ముట్టుకుంటే మహిల పడిపోతాం ఎంత సిగ్గుచేటు. ఈ మాటలు షహిద్ భగత్ సింగ్ అంటరానితనం సమస్యపై రాసిన వ్యాసంలోనివి. మనదేశంలో ఉన్నన్ని దుర్భర పరిస్థితులు ప్రపంచంలో ఏ దేశంలోనూ ఉండవు. కులం పేరుతో వివక్షత పాటించడం, గుల్లలోకి నిరాకరించడం,దాడులు, దౌర్జన్యాలు చేయడం నేటికి కూడా పాలక ప్రభుత్వాలు అమలు చేస్తున్నవి. నేడు దేశానికి మతోన్మాదం, మతతత్వ రాజకీయాలు అత్యంత ప్రమాదకరంగా మారినవి. ఒకపక్క సామ్రాజ్యవాద దాడి, మరోవైపు మతోన్మాద దాడి జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం దేశంలోని కార్పోరేట్ ,మతతత్వ వాదులతో జతకట్టి ఈ దేశం మీద జంటగా దాడి చేస్తున్నది. దేశం పేరుతో ద్వేషం , విద్వేషాలు నింపుతున్నారు. ప్రశ్నించడం నేరంగా చూస్తున్నారు. కార్పొరేట్, మతతత్వ రాజకీయాలకి వ్యతిరేకంగా మాట్లాడితే దేహద్రోహ ముద్రలు వేస్తున్నారు. ప్రజల్లో పోరాడే చైతన్యాన్ని అణచివేస్తున్నారు. మతవాద, మితవాద రాజకీయాలతో దేశంలో మతతత్వాన్ని నింపుతున్నారు. దేశ పౌరులుగా నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మతతత్వ, మతోన్మాద, కార్పోరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రపంచాధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కలసికట్టుగా ఐక్యంగా పోరాడటమే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, రాజేష్, సాయి, వెంకన్న, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, మార్చి 23 (ప్రజాదర్బార్, ప్రతినిధి) గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకు సంబంధించి జిల్లాలోని రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించేలా ఈ ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా, రైతులు విధిగా తమ పశువులకు టీకాలను వేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, పశువైద్య అధికారి బాలిగ్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న

# జగిత్యాల చెందిన వేముల ఉమారాణి

జగిత్యాల, మార్చి23, (ప్రజాదర్భార్) జగిత్యాల పట్టణానికి చెందిన వ్యాపార వేత్త వేముల ఉమారాణి ఇటీవల హైదరాబాద్ లో జరిగిన ఉగాది పద్మశాలి పురస్కారాల సభలో ఉగాది పురస్కారం ను అందుకున్నారు ఈ ఉగాది పద్మశాలి పురస్కారాలు మరియు హ్యాండ్లూమ్ టెక్స్ టైల్ ఎక్స్ పో 2026మార్చి 21, 22 వ తేదీల్లో హైదరాబాద్ లోని కే బి ఆర్ కాన్వెన్షన్ ఎల్ బి నగర్ లో జరిగగా పద్మశాలి వ్యాపార్ నెట్ వర్క్,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం,తెలంగాణ చేనేత ఐక్య వేదిక సంయుక్తంగా నిర్వహించిన ఈ బృహత్తర కార్యక్రమంలో రాపోలు వీర మోహన్ అధ్యక్షులుతెలంగాణ చేనేత ఐక్య వేదిక హైదరాబాద్ వారి చేతుల మీదుగా ఈ అవార్డ్ ని అందుకున్నారు ఈ సందర్భంగా సభా వేదికపై ప్రముఖులు వేముల ఉమారాణి ని సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ రోజున వక్తలు మాట్లాడుతూ చిన్న వయసులోనే జీవితంలో ఎన్నో కష్టాలు పడుతూ స్వయంకృషితో ఎదిగిన వేముల ఉమారాణి ఈరోజు తను చేస్తున్న సేవలను గుర్తించి సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారని, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, సనాతన ధర్మాన్ని కాపాడాలనికొత్త తరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించింది అని అన్నారు ఇంటి పనులు చేసుకుంటూ కళా, సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో చేసిన కృషి విశేషమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వేముల ఉమారాణి మాట్లాడుతూ ఈ అవార్డు నా గురువులకు, సనాతన ధర్మాన్ని కాపాడాలి అని నేను చెపుతున్న సేవలను గుర్తించి నాకు ఈ అవార్డ్ ను ఇచ్చినందుకు కృతజ్ఞతలు అలాగే ఈ అవార్డు నన్ను ఇంత ఉత్తములుగా తీర్చి దిద్దిన వారికి ఇది అంకితం, నా గ్రామం, నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు, ఇకముందు కూడా కళా, సాహిత్య, సామాజిక సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని సంకల్పిస్తున్నాను అని తెలిపారు. ఈ ఉగాది పురస్కారం అందుకోవడం ద్వారా వేముల ఉమారాణి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బంధువులు, మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. కన్నుల పండుగగా జరిగిన ఈ రెండు రోజుల ఎక్స్ పోకు ప్రజా ప్రతినిధులు పద్మశాలిప్రముఖులువిచ్చేసి సాంస్కృతి క కళా ఉ



త్సవాలు వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన పద్మశాలి మహిళా నేతలకు మరియు నాయకులకుచేనేత కళాకారులకు రచయితలకు వ్యాపారులకు ఉగాది పురస్కారాలు అందించి గౌరవించారు అని మా ప్రతినిధి కి వేముల ఉమారాణి తెలిపారు

## ప్రజావాణికి 37 ఫిర్యాదులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి,మార్చి 23,ప్రజా దర్బార్:ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమ వారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా,ప్రజల ఫిర్యాదులను సమస్య లను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారు లకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 37 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి,అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి23: ప్రజావాణి పోర్టల్ లో నమోదైన ఫిర్యాదులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,
సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 93 అర్జీలు రావడం జరిగిందని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారుల సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి (జూ+=ూమీా) ద్వారా అందే ఫిర్యాదులను 30 రోజుల్లోపు పరిష్కరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌లను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పీల్ కేసులను రెండు మూడు రోజుల్లోనే పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే భోజన నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, కొత్త మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ సకాలంలో అందించాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బియ్యంలో పురుగులు వచ్చినట్లైతే సరఫరాదారుల నుంచి సరుకులను తిరిగి పంపించి, నాణ్యమైనవి తెప్పించాలని ఆదేశించారు. పెంచిన రేట్ల ప్రకారం సరుకుల సరఫరా సక్రమంగా ఉండాలని, ప్రత్యేక అధికారులు వారానికి కనీసం రెండుసార్లు హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. అలాగే, వివిధ ప్రభుత్వ శాఖల పేరుతో ఉన్న మున్సిపల్ ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని, సంబంధిత హెచ్.ఓ.డి లు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 1 నుండి 7 వరకు నిర్వహించే 'ఆరోగ్య వారోత్సవాల'ను విజయవంతం చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా 'ఫుడ్ సేఫ్టీ మేళాలు' నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పవిత్ర రంజాన్ మాసంలో నిరంతరం సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బందిని అమన్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, డివైఎస్ఓ శ్రీనివాస్, డిఏండబ్ల్యూఓ కలీం, డిపిఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఫౌండేషన్ అధ్యక్షుడు అర్ఫాత్ ఖాన్, ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## హుండీ దొంగతనానికి యత్నించిన వ్యక్తి అరెస్ట్

మద్దూర్: మున్సిపాలిటీ, మార్చి 23 (ప్రజా దర్బార్) మద్దూరు: పోలీస్ స్టేషన్ పరిధిలో హుండీ దొంగతనానికి యత్నించిన వ్యక్తిని పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి అరెస్ట్ చేసినట్లు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. వివరాలలోకి వెళితే... దామరగిద్ద మండలం, మొగల్ మడక గ్రామానికి చెందిన ఆవుసుల రమేష్ (తండ్రి: వేణుగోపాల చారి) అనే వ్యక్తి అర్ధరాత్రి సుమారు 12:30 గంటల సమయంలో మద్దూర్ టౌన్‌లోని హనుమాన్ దేవాలయంలో ఉన్న హుండీని పగలగొట్టి దొంగతనం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ సమయంలో రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మద్దూర్ పోలీసులు అతని అనుమానాస్పద కదలికలను గమనించి వెంటనే పట్టుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టగా నేరం ఒప్పుకున్నాడు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాలలో దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.రాత్రి పహారా నిర్వహణతో నేరాల నివారణ సాధ్యమవుతుందని ఎస్సై తెలిపారు.



# భగత్ సింగ్ త్యాగ స్ఫూర్తితో - కార్పొరేట్ల,సామ్రాజ్యవాద, మతోన్మాద, ప్రభుత్వ విధానాలపై పోరాడదాం

## - శ్రమదోపిడీ లేనటువంటి సమాజం కోసం పోరాడాలి - సీఐటీయు రాష్ట్ర అధ్యక్షుడు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షుడు చుక్క రాములు




పటాన్ చెరు, మార్చి 23, (ప్రజాదర్బార్): భగత్ సింగ్ త్యాగ స్ఫూర్తితో కార్పొరేట్ల,సామ్రాజ్యవాద, మతోన్మాద, ప్రభుత్వ విధానాలపై పోరాడదామని సీఐటీయు రాష్ట్ర అధ్యక్షుడు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షుడు చుక్కా రాములు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో శాండ్విక్ పరిశ్రమలో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చుక్కా రాములు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ... భారతదేశానికి బ్రిటీష్ నుండి రాజకీయ స్వాతంత్ర్యం సాధించడం మాత్రమే లక్ష్యం కాకూడదని, భారతదేశంలోని రైతాంగం, శ్రామికులు శ్రమదోపిడీ లేనటువంటి సమాజం కోసం పోరాడాలని దానికి సోషలిజమే పరిష్కారమని భావించి తాను స్థాపించిన హిందుస్థాన్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ గా మార్చాడన్నారు. భగత్ సింగ్ జాతీయ ఉద్యమంలో వీరోచిత పాత్ర నిర్వహించినట్లు, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని దేశప్రజల ముందుంచాడని తెలిపారు. శాస్త్రీయ భావజాల వ్యాప్తికి కృషిచేసిన భగత్ సింగ్ మార్క్సిస్టు అవగాహనతో ఉద్యమాన్ని ప్రారంభించి అతి చిన్న వయసులో ఉరికంబం ఎక్కిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అమరవీరులని అభి వర్ణించారు. నేడు సామ్రాజ్యవాదులు విచ్చలవిడిగా ఇతరదేశాల మీద దాడులు చేసి ఏకపక్ష యుద్ధాలకు పాలపడినా, సుంకాలను విధించినా కనీసం అలీనోద్యమ స్ఫూర్తితో కూడా భారత్ ఖండించలేకపోవడం అత్యంత దారుణమని అన్నారు. భగతసింగ్ వర్ధంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, సభలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. భగతసింగ్ ఆశయాలను అధ్యయనం చేయటంతో పాటు వీలునామా పుస్తకాన్ని ప్రతి ఒక్కరు చదవాలని నేటి యువతరానికి ఆయన పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద శక్తులకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ లౌకిక విధానాన్ని కాపాడుకోవడమే భగత్ సింగ్ కు అందించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. అనంతరం భగతసింగ్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన "సామ్రాజ్యవాద అమెరికా ఆధిపత్య విధానాలు మన భారతదేశం పై ప్రభావం" అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి.పాండురంగా రెడ్డి, ఎ.వీరారావు, ఎమ్.సత్తిబాబు, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ జూబ్లీ వేడుకలకు తరలిరావాలి

# ఈనెల 29న కళాశాలలో జూబ్లీ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్,ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ని వేడుకలకు ఆహ్వానించిన పూర్వ విద్యార్థుల సంఘం

హనుమకొండ ప్రజాదర్బార్ మార్చి23: వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 70 వసంతాల ఉత్సవాల్లో పాల్గొనాలని కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇవి శ్రీనివాసరావు పూర్వ విద్యార్థులను కోరారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 29న (ఆదివారం) ప్లాటినం జూబ్లీ వేడుకలను నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ ని, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ని పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు అతిథులుగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వరంగల్లో విద్యనభ్యసించి ప్రస్తుతం దేశ విదేశాలలో వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ వేడుకలకు హాజరుకానున్నారని తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ. 28 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల మార్చి 29న నిర్వహించనున్న ప్లాటినం జూబ్లీ వేడుకలలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నత అధికారులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు మేకల అక్షయ్ కుమార్, పి. ఆనంద్ కుమార్, జి. మహేందర్ రెడ్డి, కె. వెంకటేశ్వర్లు, దొడ్డిపల్లి కుమార్, యం. భిక్షపతి, యం.ప్రకాశ్, బి. విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..!

హుస్నాబాద్ మార్చి 23 ప్రజాదర్బార్ బడ్జెట్ కేటాయింపుల్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలుపుతూ.ఎన్నికల హామీల్లో భాగంగా ఆనాడు గిరిజనులకు చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో భాగంగా.బడ్జెట్ లో కేటాయింపులు శూన్యం అని అక్కన్న పేట సర్పంచుల ఫోరం అధ్యక్షులు భూక్య కృష్ణ నాయక్ అన్నారు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చేత ఆనాడు ఎన్నికల్లో చేవెళ్లలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను ప్రకటించడం జరిగినదని ఈ డిక్లేషన్ లో భాగంగా శ్రీ సమ్మక్క సారలక్క గిరిజనుల అభివృద్ధి పథకంలో భాగంగా ప్రతి తండా అభివృద్ధికి 25 లక్షల రూ.నిధులను కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగినదని ఇప్పుడేమో గిరిజనులకు మొండి చేయి చూపిందని విమర్శించారు. విద్యా జ్యోతుల ఆర్థిక భరోసా పథకంలో భాగంగా పదో తరగతి పాసైన గిరిజన విద్యార్థులకి 10,000 రూ ఆర్థిక సాయం చేస్తామని. డిగ్రీ పాసైన విద్యార్థులకు 25 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని పీజీ పాసైన విద్యార్థులకి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని ఎంపిల్.పిహెచ్డి చేసిన విద్యార్థులకు 5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించడం జరిగినది. గిరిజనుల అభివృద్ధి కోసం సేవాలాల్ కార్పొరేషన్ ఆదివాసి కార్పొరేషన్ ఎరుకల కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 500 కోట్ల రూపాయలను కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. గత దశాబ్దాలుగా ఎస్టీ కార్పొరేషన్ ద్వారా.. గిరిజనులు స్వయం ఉపాధి చేసుకొని జీవనాన్ని కొనసాగే రకంగా గత ప్రభుత్వాలు అనేక స్కీమ్ లను ప్రకటించి ఆర్థిక సహాయం చేసేవి.. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. గత రెండు బడ్జెట్లలో 10158 కోట్లు కేటాయించి 3700 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. మిగతా దాదాపుగా 6000 కోట్ల రూపాయలను దారి మళ్లించడం జరిగినది. మరి ఈసారి 7937 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించడం జరిగినది. మరి గిరిజన అభివృద్ధికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవని తెలుపుతూ ఈ ప్రభుత్వానికి గిరిజనులపై ఎందుకింత చిన్నచూపు అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.



## రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే. కె ఎన్ ఆర్



శ్రీ.కసిరెడ్డి నారాయణ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే

ఆమనగల్ ప్రతినిధి మార్చి 23ప్రజా దర్బార్.. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అసెంబ్లీలో రైతుల గురించి రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ రైతులు పంటలు వేసుకున్న తరుణంలో వేరుశనగ పంటలు వేసి కానీ లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్లు సరిగా పనిచేయకపోవడంతో మా కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల రైతులకు చాలా ఇబ్బందికరంగా పంట నష్టమైన అవకాశాలు ఎంతో ఉన్నదని మా కల్వకుర్తి నియోజకవర్గం లిఫ్ట్ ఇరిగేషన్ శాఖ వారికి సత్వరమే పరిష్కారం చేయాలని శాసనసభలో ఇరిగేషన్ శాఖ వారికి తెలియజేసి మా రైతుల పంటలను ఆదుకోవాలని ఎమ్మెల్యే సభకు తెలియజేశారు రైతుల కొరకు రైతుల సమస్యలు ఎల్లప్పుడూ ప్రభుత్వం కృషి చేస్తుందని అతి తొందరగా కాల్వ పనులు పూర్తి చేసి మా యొక్క రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు

## అంగన్వాడి సిబ్బంది ధర్నా... డిమాండ్ల పరిష్కారం కోరుతూ వినతి

శామీర్ పెట,మార్చి23(ప్రజాదర్బార్):మేడ్చల్--మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం వద్ద తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అధ్యక్షురాలు జి. సునీత నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సిబ్బంది తమ సమస్యలను ప్రస్తావించారు. టీచర్లు, హెల్పర్లకు రూ.26,000 వేతనం, సుప్రీంకోర్టు ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్లు, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిభారం తగ్గించడంతో పాటు 2026 విద్యా విధానాన్ని సవరించాలని కోరారు.అనంతరం కలెక్టర్, డీడబ్ల్యూవోకు వినతిపత్రం సమర్పించారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కోశాధికారి శివరాణి, నాయకులు శ్రీలత, రాణి, షైన్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.అశోక్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికి న్యాయం

# ప్రజావాణిఫిర్యాదులు క్షుణ్ణంగా పరిశీలన

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



మెదక్ ప్రతినిధి,మార్చి 23:( ప్రజా దర్బార్) చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగాఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదునుక్షుణ్ణంగాపరిశీలించారుతక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్హెచ్ఓలతో నేరుగా ఫోన్లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజా వాణి కార్యక్రమం ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం రోజురోజుకు మరింత పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జనగణన చేయాలి

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్ గరిమ అగ్రవాల్




రాజన్న సిరిసిల్ల, మార్చి – 23జనగణన – 2027 ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 లో భాగంగా లిసెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్, మొబైల్ యాప్, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో హౌస్ లిస్టింగ్, బ్లాక్స్ డిజిటల్ విధానంలో సిద్ధం చేయడం, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం తదితర అంశాలపైలి పై చార్జ్ సహాయకులు, సాంకేతిక సహాయకులకు శిక్షణ కార్యక్రమం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగప డుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. శిక్షణలో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, గణాంక అధికారి సంపత్, డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 23 :- మరిపెడ గెస్ట్ హౌస్ ఆవరణలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినట్లు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.డి అబ్దుల్ రషీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడు అని పేర్కొన్నారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడుతూ, యువతలో జాతీయ చైతన్యం నింపిన గొప్ప విప్లవకారుడని అన్నారు. ఆయన ఆశయాలు, త్యాగం, దేశభక్తి ఈ తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో పెరుగుతున్న అసమానతలు, అన్యాయాలపై పోరాడటానికి భగత్ సింగ్ ఆలోచనలు ఎంతో ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొంది సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా గెస్ట్ హౌస్ ఆవరణలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆశయాలపై చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమూద్, సోహెల్, వెంకన్న, రమేష్, సత్యం, శీను, లచ్చన్న, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి వచ్చి దొంగ పై కేసు నమోదు చేయాలి



మద్దూర్, మున్సిపాలిటీ మార్చి 23( ప్రజా దర్బార్)మద్దూరు: మున్సిపాలిటీలో ఆదివారం అర్ధ రాత్రి సమయంలో పాత బస్టాండ్ చౌరస్తాలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో మరియు అయ్యప్ప స్వామి దేవాలయంలో దొంగతనం చేసిన వ్యక్తిని మద్దూర్ యువత పోలీసులకు అప్పగించారు అట్టి వ్యక్తిపై,మద్దూరు పోలీస్ స్టేషన్లలో ఎస్సై విజయ్ కుమార్ కి హనుమాన్ అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు, మరియు కౌన్సిలర్ లో, సోమవారం, ఫిర్యాదు చేశారు, కార్యక్రమంలో,కౌన్సిలర్, లో కే దినేష్ కుమార్, జె గోపాల్, మరియు అంజయ్య, జీడి ప్రకాష్, నరసింహ, భాస్కర్, కే రాకేష్, ఎస్సైకి ఫిర్యాదు చేశారు,

## అంగన్వాడీల సమస్య లు పరిష్కరించాలి

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (ప్రజాదర్బార్): అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహ బిందు లు డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆఫీస్ ఆఫీస్ ముందు 7 వందల మందితో మూడు గంటల పాటు ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్ కు సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం కలెక్టర్కు అందజేశారు. ఈ సందర్భంగా సమ్మెట రాజ మౌళి స్నేహబిందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ 50 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని... వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు అత్యధికులు ఉన్నారని... నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడంతో రాష్ట్ర కమిటీ అంగన్వాడీ పిలుపులో భాగంగా కలెక్టర్ ఆఫీస్ ముందు 700 మందితో ధర్నా చేయడం జరిగింది. కనీస వేతనములు 26000 ఇవ్వాలని ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలని.. ఫ్రీ పై మరి విద్యను అంగన్వాడీ కేంద్రాలలోనే నిర్వహిం చాలన్నారు. టీచర్స్ హెల్పర్స్ ఇద్దరికీ ఒకేసారి మే నెల అంతా సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న, వాసం దుర్గారావు, పగిడి పాల తిరుపతమ్మ, గుండు సులోచన, కుమ్మరి కుంట్ల జ్యోతి, సమ్మెట లలిత, ఏ ఉమ, కే సంధ్య, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రం లోకి సెల్ ఫోన్ లను అనుమతించకూడదు:జిల్లా కలెక్టర్

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

### సోమవారం ప్రభుత్వ మోడల్ బేసిక్ హై స్కూల్ పరీక్ష కేంద్రం తనిఖీ





(ప్రజాదర్బార్/ మహబూబునగర్) పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త చీఫ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ హై స్కూల్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను అలాగే విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు భద్రత చర్యలు వండి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ కూలి పోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే గోడ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలను ఎటువంటి సమస్యలు లేకుండా సజావుగా నిర్వహించాలని జాగ్రత్తగా ఉండాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మినీ సరస్ మేళాను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

### జిల్లా కేంద్రంలోని శిల్పారామం లో ఉమ్మడి జిల్లా గ్రామీణ మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకం-స్వయం సహాయక సంఘాల ద్వారా 50 స్టాళ్ల ఏర్పాటు

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం శిల్పారామం లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలు, నాబార్డ్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన "మినీ సరస్ మేళ" ను సోమవారం జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా ప్రారంభించారు. ఈనెల 29 వరకు నిర్వహించనున్న మినీ సరస్ మేళాను ప్రజలు పెద్ద ఎత్తున సందర్శించి స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన వస్తువులను వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ఎగ్జిబిషన్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన స్వయం సహాయక సంఘాల ద్వారా సుమారు 50 స్టాళ్లను ఏర్పాటు చేశారు. గ్రామీణ అలాగే పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను ఈ స్టాళ్లలో ప్రదర్శించి విక్రయానికి ఉంచారు. ఎగ్జిబిషన్ ప్రారంభం అనంతరం కలెక్టర్ కొన్ని స్టాళ్లను సందర్శించి స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. సభ్యులతో మాట్లాడి వారి అనుభవాలు బ్యాంకుల ద్వారా పొందుతున్న రుణాలు, ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ విధానాలు, ఆదాయం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో మినీ సరస్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందని కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ డిఆర్డిఏ నగరపాలక సంస్థ ఇతర శాఖల అధికారులను ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట గద్వాల వనపర్తి నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా స్టాళ్ళు ఏర్పాటు చేసి వారు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించి విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ అలాగే ప్రోత్సాహం కల్పించడమేనని పేర్కొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ఈ ఎగ్జిబిషన్ను సందర్శించి స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. దీంతో వారు ఆర్థికంగా బలోపేతం అవుతారని కలెక్టర్ తెలిపారు. శిల్పారామం ఒక మంచి పర్యాటక స్థలం కావడంతో ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సాయంత్రం వేళల్లో ఎగ్జిబిషన్ను సందర్శించి అలాగే ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన వస్తువులను కొనుగోలు చేసి స్వయం సహాయక సంఘాల మహిళలకు మద్దతు తెలిపాలని తెలిపారు. అలాగే సాయంత్రం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి ఆనందంగా గడపవచ్చని కూడా కలెక్టర్ తెలిపారు. ఈ మినీ సరస్ ఎగ్జిబిషన్ లో స్వయం సహాయక సంఘాల స్టాళ్లతో పాటు పోలీసు శాఖ ఆధ్వర్యంలో భరోసా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ బీసీ సంక్షేమ శాఖ, ఎస్బిఐ బ్యాంక్ స్టాళ్లు ఏర్పాటు చేసి వివిధ అభివృద్ధి అలాగే సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, స్థానిక సంస్థల కదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి ఆర్ డి ఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రామానుజులు రెడ్డి, నాబార్డ్ ఏజీఎం డి ఈ రవిశంకర్, డిడిఎం షణ్ముఖ చారి, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ యాదయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

(ప్రజాదర్బార్/ మహబూబ్నగర్) స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సోమవారం జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీఓ ,ఎంపీడీఓ, పంచాయతీరాజ్ ఏఈ లతోపాటు ఉపాధి హామీ పథకం పనులు, ఆస్తి పన్ను వసూలు, ఇందిరమ్మ ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.



# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి:కలెక్టర్ కుష్బూ గుప్తా

## ప్రజావాణికి 90 దరఖాస్తులు



(ప్రజాదర్బార్ /మహబూబునగర్)ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కుశుబుగుప్త ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూ సర్వే, రెవెన్యూ సంబంధిత సమస్యలు, గృహ నిర్మాణ పథకాలు, వృద్ధాప్య పింఛన్లు, మునిసిపాలిటీ, పంచాయతీ పాలనకు సంబంధించిన అంశాలపై మొత్తం 90 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్క ఫిర్యాదు దారిని సమస్యను జిల్లా కలెక్టర్ శ్రద్ధగా విని సమస్యల స్వభావాన్ని అర్థం చేసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు చేస్తూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన విన్నతులపై నిర్దిష్ట కాల పరిమితిలో స్పందిస్తూ, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను తగ్గించే దిశగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ, జిల్లా పరిషత్ సీఈవో, ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి వెంకటరెడ్డి, ఆర్డీఓ నవీన్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామ్ నగర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



(ప్రజాదర్బార్/ మహబూబునగర్) స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సోమవారం జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని చీఫ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు.

## డంపింగ్ యార్డ్ ను సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



(ప్రజాదర్బార్/ మహబూబునగర్) స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సోమవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ వీరన్నపేట లో ఉన్న చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. డంపింగ్ యార్డులో తీసుకోవాల్సిన చర్యలను, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి రెండు రోజులకు ఒకసారి నీటిని పొడి చెత పై వేసి మంటలు రాకుండా అదనం అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్మీ కంపోస్ట్ ప్లాంట్లను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో పనిచేస్తున్న సిబ్బందికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# భద్రతా సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ

### సమీక్షలో పాల్గొన్న దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖల ప్రధాన అధిపతులు, జోన్ పరిధిలోని ఆరు డివిజన్ల డిఆర్ఎమ్ లు, ఇతర సీనియర్ అధికారులు.




(ప్రజాదర్బార్/హైదరాబాద్) దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖల ప్రధాన అధిపతులు, ఇతర సీనియర్ అధికారుల తో కలిసి భద్రత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం(23.03.2026) నాడు సికింద్రాబాద్ రైల్వే నిలయం లో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, నాందేడ్ ఇలా ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్ లు( డి ఆర్ ఎం లు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైలు కార్యకలాపాలపై జోన్ అంతట తీసుకోవాల్సిన తగు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సమస్యల పరిష్కారానికి ఒక క్రమబద్ధమైన అలాగే దశల వారి విధానాన్ని అనుసరించాలని జనరల్ మేనేజర్ శ్రీవాత్సవ నొక్కి చెప్పారు. అనివార్య సంఘటనలను నివారించడానికి ట్రాక్ల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు, ముఖ్యంగా పాయింట్లు అండ్ క్రాసింగ్లు భద్రతకు సంబంధించిన అలారం ల వద్ద భద్రత డ్రైవ్ లు, అలాగే తనిఖీలు చేపట్టడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ట్రాకుల సమీపంలో పనులు జరుగుతున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందిని అప్రమత్తం చేయడానికి పని స్వభావం ఆధారంగా అవసరమైన హెచ్చరిక ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన అధికారులకు అలాగే చతుర స్థాయి సిబ్బందికి సూచించారు. రైల్వే ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి భద్రత పరికరాల నిర్వహణ మొదలైన భద్రత జాగ్రత్తలను కూడా జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ సమీక్షించారు. ఆయన నాన్ ఇంటర్ లాక్డ్ లెవెల్ క్రాసింగ్ గేట్లను కూడా పరిశీలించారు. కంటే కాకుండా జోన్ అంతట రైలు ఫిట్టింగ్ ల నాణ్యతను సమీక్షించారు.



## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

లోకేశ్వరం మార్చి 23 (ప్రజాదర్బార్) లోకేశ్వరం మండల పరిధిలోని మన్మద్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాయమొల్ల లలిత భోజన్న మాట్లాడుతూ..వేసవి నేపథ్యంలో బాటసారుల, ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాలతి, ఉపసర్పంచ్ గీతా భవాని,మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,నాయకులు సాయిప్రసాద్, భోజరెడ్డి,భోజరాం, పిట్ట రాములు, గంగకిషన్, మరియు గ్రామ పెద్దలు రాజలింగం, రమేష్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.